క్లుప్తంగా

సోషల్ మీడియా పోస్టులపై చర్యలు

సింగరేణి(కొత్తగూడెం): సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేవిధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినవారిపై చర్యలు తీసుకుంటామని సింగరేణి డైరెక్టర్(పా) కార్యాలయం ఇటీవల ఓ ప్రకటన విడుదల చేసింది. కంపెనీ స్టాండింగ్ ఆర్డర్ క్లాజు 25.0 లోని 25.23 మరియు 25.40 ప్రకారం దుష్ప్రవర్తన చర్యగా పరిగణించబడుతుందని ఉద్యోగులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. అసలు కంపెనీకి సంబంధించిన ఏ పోస్టులనైనా ప్రతీ ఏరియాలోని పబ్లిక్ రిలేషన్ (కమ్యూనికేషన్) విభాగానికి కేటాయించటం జరిగిందని, ఈ విషయమైన అన్ని గనులు, డిపార్ట్‌మెంట్ల వద్ద గల నోటీస్ బోర్డ్‌లో పెట్టటం జరిగిందని ఉద్యోగులు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు.

లైబ్రేరియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ప్రసాద్

కొత్తగూడెంఅర్బన్: ప్రభుత్వ జూనియర్ కళాశాల లైబ్రేరియన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కె.ప్రసాద్‌బాబు ఎన్నికయ్యారు. ఆదివారం కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల అధికారి సత్యనారాయణ సమక్షంలో ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా కె.గరుడాచలం, ఉపాధ్యక్షుడిగా వి.నవీన్, కార్యదర్శిగా ఎండీ.కాశీం, సహాయ కార్యదర్శిగా బి.బాబు, మహిళా కార్యదర్శిగా విజయలక్ష్మి, కోశాధికారిగా ఎండీ.సలీంజావీద్, కార్యవర్గ సభ్యులుగా ఏ.ప్రభావతి, పి.పద్మావతిలను ఎన్నుకున్నారు. ఖమ్మం జిల్లా గ్రంథపాలకులు సత్యనారాయణ, ప్రసాద్‌బాబు, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.ఖుర్షీద్ అహ్మద్, డిగ్రీ కళాశాల గ్రంథపాలకులు విజయకుమార్ పాల్గొన్నారు.

వ్యాపారులకు నోటీసులు

ఇల్లెందు: ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో కొంతమంది వ్యాపారులు అక్రమ వ్యాపారం చేస్తున్నారు. వారిని గుర్తించిన మార్కెట్ సెక్రెటరీ నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం సోదా నిర్వహించారు. గ్రామాల్లో అక్రమంగా జీరో వ్యాపారం చేస్తున్న వారికి నోటీసులు అందజేస్తున్నారు. పోలారంలో ఓ వ్యాపారి షాప్‌కు నోటీస్ అందజేశారు.

గ్రామ కార్యదర్శి పోస్టులను భర్తీ చేయండి..

జూలూరుపాడు: మండలంలో ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శి పోస్టులను తక్షణమే ప్రభుత్వం భర్తీ చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు తంబర్ల నరసింహారావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన జూలూరుపాడులో మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఇన్‌చార్జి వ్యవస్థకు దూరంగా ఉంచాలన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఖాళీగా ఉన్న జీపీ సెక్రటరీ స్థానాల్లో రెగ్యులర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులతో భర్తీ చేయాలని కోరారు. జీపీ సెక్రటరీలను మరో గ్రామ పంచాయతీకి ఇన్‌చార్జి సెక్రటరీలుగా నియమించడంతో పని భారంతో ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. కులగణన, ఇందిరమ్మ ఇళ్ల సర్వేలతో సతమతం అవుతున్న దృష్ట్యా ఖాళీగా ఉన్న జీపీల్లో సెక్రటరీలను నియమించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

చెన్నూరు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

పాల్వంచ: చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామికి ఆయన నివాసంలో ఆదివారం జాతీయ మాల విద్యుత్ ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారులు జి.చెన్నయ్య, కేటీపీఎస్ ఉద్యోగి, జాతీయ మాల విద్యుత్ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు బూర్గుల విజయ భాస్కర్‌రావు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం జిల్లా మాల మహానాడు యూత్ అధ్యక్షుడు బద్దం రాహుల్, అనంతయ్య, బక్కన్న, విజయరావు, రాములు పాల్గొన్నారు.

తొలగని అవాంతరాలు

ఇల్లెందురూరల్: ఇందిరమ్మ ఇంటింటి సర్వేకు నేటికీ అవాంతరాలు తప్పడం లేదు. మండలంలోని 29 గ్రామపంచాయతీలలో కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి దరఖాస్తుదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు విధించింది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా సర్వే ఇంకా కొనసాగుతూనే ఉంది. సర్వే చేస్తున్న కార్యదర్శులు దరఖాస్తుదారుడి పరిస్థితిని తెలియజేయడానికి ఫొటోలు తీయాల్సి వస్తోంది. దరఖాస్తుదారుడు ఉంటున్న ఇంటిని, అతని స్థలం, ఇంటి పరిస్థితి తెలిసేలా, ఇంటి స్థలానికి సంబంధించిన కాగితాల ఫొటోలు తీయాల్సి ఉంది. ఇదిలా ఉండగా సర్వేకు కార్యదర్శులు వెళ్లిన సమయంలో దరఖాస్తుదారుడు లేకపోవడంతో రెండు, మూడు సార్లు వెళ్లాల్సి వస్తోంది. దరఖాస్తుదారులు అందుబాటులో లేనిచోట సర్వే పూర్తి చేయడానికి ఎక్కువ సమయం తీసుకోవాల్సి వస్తోందని కార్యదర్శులు అంటున్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు సమర్పించిన కొందరు ఉపాధి, పిల్లల చదువుల నిమిత్తం పొరుగు గ్రామాలకు వెళ్లిపోవడంతో కార్యదర్శులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతీ దరఖాస్తును పరిశీలించి సర్వే పూర్తి చేయాలని ఆదేశాలు ఉండటంతో ఇబ్బందిగా ఉందని కార్యదర్శులు చెబుతున్నారు.

‘ఉపాధి’లో పశువుల పాకలు

- సుజాతనగర్ మండలానికి పది యూనిట్లు కేటాయింపు
- ఈజీఎస్‌లో పూర్తి సబ్సిడీపై నిర్మాణాలు
- రైతుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం


వేపలగడ్డ గ్రామంలో నిర్మించిన పశువుల కొట్టం (ఫైల్)

సుజాతనగర్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల పాకల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఒక్కో మండలానికి పదేసి చొప్పున మంజూరు చేయగా.. సుజాతనగర్ మండలంలో లక్ష్యానికి మించి సుమారు 30 పశువుల పాకల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ నిర్మాణాలు పూర్తయితే పశు పోషకుల ఇబ్బందులు తొలగనున్నాయి. మనుషులు తల దాచుకోవడానికి ఇల్లు ఎంత అవసరమో... పశువులు ఆరోగ్యంగా ఉండటానికి కొట్టాలు అంతే ముఖ్యం. వీటిని నిర్మించుకోవడానికి ఆర్థిక స్తోమత లేని చాలామంది పశువుల పెంపకందారులు ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి రైతులు, పాడి పెంపకందారులు పశువుల పాకల నిర్మాణాలను పూర్తిగా సబ్సిడీపై నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సాయమందించేందుకు ప్రణాళికలు రూపొందించింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పశువుల పాకలు నిర్మించేందుకు నిర్ణయించింది. ఆసక్తి గల రైతులు, పెంపకందారుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

ఆరుబయట, చెట్ల కిందే పశువులు..

మండలంలోని చాలా గ్రామాల్లో రైతులు, పశువుల పెంపకందారులకు పశువుల పాకలు లేవు. దీంతో పశువులను ఆరుబయట, చెట్ల కిందనే ఉంచుతున్నారు. ఇళ్ల వద్ద స్థలం లేని రైతులు రోడ్ల వెంబడే కట్టేస్తున్నారు. దీంతో పశువులు చలి, ఎండ, వానకు రోగాల బారిన పడుతున్నాయి. దూడలు మృత్యువాతపడుతున్నాయి. పశువులను రోడ్ల వెంబడి కట్టేయడం వలన ద్విచక్రవాహనాలు, ఇతర వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవ్వడమే కాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. పశువుల పాకలు లేకపోవడం వలన వానాకాలంలో మేత సైతం తడిసి వృథా అవుతోంది. అయితే ప్రభుత్వం పశువుల పాకల నిర్మాణాలు చేపడుతుండటంతో సన్న, చిన్నకారు రైతుల వెతలు తీరనున్నాయి. సబ్సిడీపై పాకల నిర్మాణాలకు అర్హత గల రైతులు, పశువుల పెంపకందారులు గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా ఉపాధి అధికారులకు దరఖాస్తులు అందించాల్సి ఉంటుంది.

రూ.84 వేల సబ్సిడీ..

సుజాతనగర్ మండల వ్యాప్తంగా 21 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో తెల్లజాతి, నల్లజాతి పశువులు కలిపి 9 వేలు, మేకలు, గొర్రెలు 14 వేలు, కోళ్లు 43 వేలు ఉన్నాయి. మండలంలో పశువుల పాకల నిర్మాణాలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 10 యూనిట్లు కేటాయించగా.. అదనంగా మరో 20 కలిపి మొత్తం 30 పశువుల పాకలు నిర్మించే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. ఒక్కో పశువుల పాకకు రూ.84 వేలు ఇవ్వనున్నారు. 17.50 ఫీట్ల పొడవు, 10 ఫీట్ల వెడల్పుతో వీటి నిర్మాణాలు చేపట్టనున్నారు. షెడ్ల నిర్మాణాలను పూర్తి చేసిన అనంతరం రైతుల బ్యాంక్ అకౌంట్లో ఈజీఎస్ పథకం ద్వారా డబ్బులు జమ చేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

ఇబ్బందులు పడుతున్నాం...



పశువుల పాక లేకపోవడంతో గేదెలను ఆరుబయటే కట్టేస్తున్నాం. దీంతో ఎండ, వాన, చలిలో అవి ఇబ్బందులు పడుతూ రోగాల బారిన పడుతున్నాయి. ఉపాధి హామీ పథకంలో పశువుల పాకలను ప్రభుత్వం మంజూరు చేస్తోందని తెలిసి దరఖాస్తు చేసుకోగా మంజూరు అయింది. త్వరలో నిర్మాణం ప్రారంభిస్తాం.

– వసంత దుర్గాప్రసాద్, సుజాతనగర్

దరఖాస్తు చేసుకోవాలి..



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పశువుల పాకల నిర్మాణాలకు అర్హత గల రైతులు, పశువుల పెంపకందారులు గ్రామ పంచాయతీల్లో దరఖాస్తు చేసుకోవాలి. వాటిని పరిశీలించి అర్హులైన వారికి పశువుల పాకలు మంజూరు చేస్తాం. నిర్మాణాలు పూర్తయిన అనంతరం వాటి కొలతలు వేసి డబ్బులు జమ చేస్తాం.

– బి.భారతి, ఎంపీడీఓ, సుజాతనగర్

క్రీడలతో మానసికోల్లాసం


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సాబీర్‌పాషా

జూలూరుపాడు: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగించడంతోపాటు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా అన్నారు. ఆదివారం జూలూరుపాడులో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలపై దృష్టి సారించాలని కోరారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని విన్నవించారు. సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, యల్లంకి మధు, ఎస్కే చాంద్‌పాషా, నిర్వాహకులు రాయల సిద్ధు, కళ్లోజి నరేష్, వినోద్, సురేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులు ప్రజాసేవ చేయాలి


వెంకటరత్నం దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

పాల్వంచరూరల్: ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం ప్రజాసేవకు అంకితం కావాలని మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని పెద్దమ్మ గుడి సముదాయంలోని ఫంక్షన్ హాల్‌లో ఆదివారం కేటీపీఎస్ (ఓఅండ్ఎం)లో 28 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పనిచేసి ఉత్తమ కార్మికనేతగా గుర్తింపు పొందిన మొదటి గ్రేడ్ ఫోర్‌మెన్‌గా ఉద్యోగ విరమణ చేసిన గుర్రం వెంకటరత్నంను సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల పాల్గొని ఆయనను శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ కార్మిక నాయకులు చారుగుండ్ల రమేష్, తోట కోటేశ్వరరావు, నాయకులు కొండం వెంకన్న, మేదమెట్ల వెంకటేశ్వర్లు, ఎం.రాజ్‌గౌడ్, పైడిపెల్లి మహేష్, కందుకూరి రాము, పైడిపల్లి మనోహర్, కాపా శ్రీను, పండు పాల్గొన్నారు.

20న ఐటీడీఏ ముట్టడి


అభివాదం చేస్తున్న ఆదివాసీ నాయకులు

పాల్వంచ: జీఓ నంబర్ 3 గిరిజనుల ఉద్యోగ రిజర్వేషన్‌ను పునరుద్ధరించాలని, ఈ మేరకు ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు అన్నారు. ఆదివారం స్థానిక వర్తక సంఘం భవనంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు వాగబోయిన చంద్రయ్య దొర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కామరాజు మాట్లాడుతూ... జిల్లాలోని ఐటీడీఏ భద్రాచలం ప్రాంతం ఆదివాసుల చట్టాలు, జీఓల అమలు పూర్తి ఉల్లంఘించబడుతున్నాయని, మైదాన ప్రాంత గిరిజనేతరులు వలస వచ్చి ఏజెన్సీ మండలాలు, గ్రామాల్లో స్థిరపడి వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా ఐటీడీఏ అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఈసాల సురేశ్, తాటి వెంకటేశ్వర్లు, నూప సీతయ్య, భట్టు కనకరాజు, పాయం రమేష్, వెంకట నారాయణ, సూర్యబాబు, తాటి వెంకటేశ్వర్లు, కుర్సం రవి, వాడె రాంబాబు, ఏడూళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పని చేసిన వారికే పదవులు


మాట్లాడుతున్న కొత్వాల శ్రీనివాసరావు

కొత్తగూడెంరూరల్: టెలికం బోర్డు అడ్వైజరి కమిటీ సభ్యులుగా బోదాస్ కనకరాజు, కుమార్, ట్రాన్స్‌పోర్ట్ కమిటీ సభ్యులుగా బాదర్ల జోషి నియమించినట్లు డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం చుంచుపల్లి మండలంలోని ఎంపీ పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కష్టపడి పని చేసిన వారికే పదవులు ఇవ్వటం జరిగిందన్నారు. కష్టపడి పనిచేసే వారికి భవిష్యత్‌లో మంచి అవకాశాలు కల్పిస్తామన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధికి సీఎం రేవంతర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరవలేనిదన్నారు. కాంగ్రెస్ పార్టీకి తమపై నమ్మకం ఉంచి అడ్వైజరీ బోర్డు సభ్యులుగా తమను నామినేట్ చేసిన ఖమ్మం ఎంపీ రాం సహాయం రఘురాంరెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళీలకు కృతజ్ఞతలు తెలిపారు. బోదాస్ కనకరాజు, కుమార్, బాదర్ల జోషి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా తమ సేవలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, టీపీసీసీ సభ్యుడు నాగసీతారాములు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్రత్రివేది, పెదబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, కౌన్సిలర్ రైల్వే బోర్డు సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్, పాల్వంచ మండల అధ్యక్షుడు కొండ వెంకన్న, పూనెం శ్రీను, వాసు, కేకే శ్రీను, మసూద్, బాలపాసి, విప్లవరెడ్డి, పాల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు..

పాల్వంచరూరల్: మండల పరిధి కేశవాపురం, జగన్నాథపురం గ్రామాల మధ్య కొలువై ఉన్న పెద్దమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణానికి అమ్మవారి భక్తులైన సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామానికి చెందిన కె.సుబ్బారావు, నాగలక్ష్మి దంపతులు రూ.5,001, చిట్టిమోజు చక్రధర్, సౌజన్య దంపతులు రూ.5,116 విరాళాలు అందజేసినట్లు ఆలయ ఈఓ ఎస్.రజనీకుమారి ఆదివారం తెలిపారు. విరాళాలు అందజేసిన భక్త దంపతులకు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదాలను అందజేశారు.

విద్యార్థుల ప్రతిభ

కొత్తగూడెంఅర్బన్: పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో శుక్ర, శని వారాల్లో బాలోత్సవ్ చిల్డ్రన్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో రెండు రోజుల కథా కవిత కార్యశాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మేదరబస్తీలోని శ్రీ రాగా స్కూల్ విద్యార్థులు వినయ్ కుమార్, రక్షిత, రిషిత్‌రాణా, హేమంత్ నాయక్, కార్తీక్, రేశ్వంత్ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు ఆదివారం స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్, డైరెక్టర్ మల్లారపు కవిత విద్యార్థులను అభినందించారు.

గడువు పెంపు

కొత్తగూడెంఅర్బన్: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని మార్చి 31వ తేదీ వరకు పొడిగించారని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ.యాకుబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మహిళ మృతి

సుజాతనగర్: మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ ఆదివారం గుండెపోటుతో మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాలు.. సీకా జ్యోతి (43) హృద్రోగ సమస్యతో బాధపడుతోంది. ఇంట్లో పనులు చేసుకుంటున్న క్రమంలో గుండెపోటుకు గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. భర్త వెంకటేశ్వర్లు పదేళ్ల క్రితం మృతి చెందాడు. కుమారుడు పవన్ గత ఆగస్టులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మతి స్థిమితం కోల్పోయాడు.

లక్ష్మి మృతికి సంతాపం

జూలూరుపాడు: మాచినేనిపేటతండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు మాతృమూర్తి లకావత్ లక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆదివారం దశదిన కర్మ కార్యక్రమానికి పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, లావుడ్యా రాములు నాయక్, కొండబాల కోటేశ్వరరావు, ఇన్‌కంట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ ఎల్.జీవన్ లాల్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, నాయకులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, లేళ్ల వెంకటరెడ్డి, బానోత్ విజయాబాయి, నాగా సీతారాములు, అల్లాడి నరసింహారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మాలోత్ మంగీలాల్ నాయక్, దుద్దుకూరి మధుసూదన్‌రావు, యల్లంకి సత్యనారాయణ, పోలుదాసు కృష్ణమూర్తి, భూక్యా కళావతి, చావా వెంకటరామారావు, భూక్యా వీరభద్రం, యాసా నరేష్, బానోత్ ధర్మా, వై.గోపాల్‌రావు ఉన్నారు.

రైతులను దగా చేస్తున్న ‘కాంగ్రెస్’

కొత్తగూడెంఅర్బన్: రాష్ట్రంలోని రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దగా చేసిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రా కామేష్ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. రైతు బంధు పెట్టుబడి సాయాన్ని పెంచుతామని, రైతు భరోసాకు ఏటా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. శనివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో రైతుల ఆశలను అడియాసలు చేసిందని తెలిపారు. రైతు భరోసాను కుదించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రుణమాఫీని సగం మందికి కూడా ఇవ్వలేదని, బోనస్ ఇస్తామన్న హామీ బోగస్ అయిందని, పంట బీమా పత్తా లేదని రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లబ్ధి పొందాలని రైతు భరోసా డ్రామా మొదలు పెట్టిందని ఆరోపించారు.

టేకులపల్లి: సన్న రకం వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ బోగస్‌గా మారిందని బీఆర్ఎస్ టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్ విమర్శించారు. ఈ మేరకు ఆదివారం విలేకరులతో మాట్లాడారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేపట్టలేదని, మంత్రులు మాటలకే పరిమితమయ్యారన్నారు. మహిళలకు నెలకు రూ.2500 విషయం మరిచిపోయారని, ఆసరా పింఛన్లు పెంపు జరగలేదని, ఇందిరమ్మ ఇళ్లకు సర్వే పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

సింగరేణి డ్రైవర్ల కమిటీ ఎన్నిక


డ్రైవర్ల కమిటీ సభ్యులు

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియా కన్వేనియన్స్ డ్రైవర్ల కమిటీ ఎన్నిక ఆదివారం ఇల్లెందులో జరిగింది. అధ్యక్షుడిగా భూక్యా రాజేష్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డిబోయిన గోపి, ఉపాధ్యక్షుడిగా ఊట్ల రాజేష్, సహాయ కార్యదర్శులుగా తోకల ప్రేమ్‌కుమార్, తేజావత్ వెంకన్న, గంటల రాము, వేణులను ఎన్నుకున్నారు. టీయూసీఐ రాష్ట్ర నాయకుడు యాకుబ్ షావలీ మాట్లాడుతూ... సింగరేణిలో ఏడు సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు పెంచుతుందని ఆశగా ఎదురు చూస్తున్నామన్నారు. డ్రైవర్ల హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడి సాధించుకోవాలని కోరారు. నాయకులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, కొత్తపల్లి రఘు తదితరులు ఉన్నారు.

సింగరేణి విద్యాసంస్థలో స్పెషల్ క్లాసులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి విద్యాసంస్థలో ఇంటర్, పదో తరగతి చదివే విద్యార్థులు చదువులో రాణించేందుకు ప్రత్యేక క్లాసులు నిర్వహించనున్నామని సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఈ రెండు క్లాసులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నామని, దీనిలో భాగంగా వారికి నిర్వహించే శిక్షణ అంశాలను వివరించారు. వాటిలో ప్రధానంగా తల్లితండ్రులతో సమావేశాలు, అదనపు తరగతుల నిర్వహణ, ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత దృష్టి, తరుచు పునర్విమర్శ, విద్యార్థులు తెల్లవారుజామున నిద్రలేచి అధ్యయన ప్రణాళిక, ఒత్తిడి లేని ధ్యాన పద్ధతుల శిక్షణ, ఏకాగ్రతను పెంచే పద్ధతుల బోధన, ఆహార ప్రణాళిక, ముఖ్యమైన అంశాలపై దృష్టి, పరీక్ష సరళి, విశ్లేషణ, పరీక్షలు రాసే అభ్యాసం, ప్రేరణ తరగతులు నిర్వహించనున్నామని వివరించారు.

మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

జూలూరుపాడు: మట్టి అక్రమ తవ్వకాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఆదివారం ఆయన జూలూరుపాడులో మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల్లోని గుట్టలను అక్రమార్కులు తవ్వేస్తున్నారని ఆరోపించారు. జేసీబీలతో తవ్వి అక్రమంగా గ్రావెల్‌ను ట్రాక్టర్లు, టిప్పర్లలో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు చెప్పారు. మట్టి తవ్వకాలపై సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణిలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మట్టి మాఫియాపై ఉక్కుపాదం మోపాలని కోరారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు మోహన్ పాల్గొన్నారు.

అడ్డుకట్ట వేయాలి.. మట్టి అక్రమ తోలకాలకు అడ్డుకట్ట వేయాలని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బానోత్ దుర్గాప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన జూలూరుపాడులో విలేకరులతో మాట్లాడుతూ.. అక్రమార్కులు రాత్రివేళలో మట్టిని తరలిస్తున్నట్లు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి, రెవెన్యూ వ్యవస్థను విచ్ఛిన్నం చేయడంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నట్లు పేర్కొన్నారు. వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థ లేకపోవడంతో మండల రెవున్యూ అధికారులపై ప్రస్తుతం పనిభారమే కాకుండా వీఆర్ఓ, వీఆర్ఏల పని కూడా చేయాల్సి రావడంతో మరింత పని పెరిగిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను పునరుద్ధరించాలని కోరారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులు స్పందించి మట్టి అక్రమ తవ్వకాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరారు. భూక్యా చరణ్, సీతారాం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ప్రతీ ఇంట్లో కాంతులు నింపాలి..


సంబురాల్లో పాల్గొన్న కమ్మ సంఘం సభ్యులు


పాల్వంచ: మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను భావితారాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, సంక్రాంతి ప్రతీ ఇంట్లో కాంతిని నింపాలని కమ్మ సంఘం పాల్వంచ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక కమ్మ సేవా సంఘం ప్రాంగణంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. బోగి మంటలు, కోడిపందాలు, హరిదాస్ కీర్తనలు, తెలుగు ప్రజలు వంటలను ప్రదర్శించారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వర్లు, డాక్టర సుధాకర్‌రావు, భరత్ కృష్ణ, ప్రమీలాదేవి, కిలారు పురుషోత్తం, బిక్కసాని వనలత, నర్సింహారావు, ఇంటూరి వెంకటేశ్వరరావు, ప్రసాద్, హరిసత్యనారాయణ, కనగాల కట్ల శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం

సూపర్‌బజార్(కొత్తగూడెం): సమగ్రశిక్షాలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని, మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగాలలో వెయిటేజీ కల్పించాలని, పీటీఏలకు 12 నెలల వేతనం అందించాలని, రియల్ విధానాన్ని ఎత్తేయాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం సమగ్ర ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మె ఆదివారం 27వ రోజుకు చేరుకుంది.

ఈ సందర్భంగా కలెక్టరేట్ ధర్నాచౌక్‌లో సమ్మె శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సమగ్రశిక్షా ఉద్యోగులు సంజీవ్ నాయక్‌కు సమస్యల వినతిపత్రాన్ని అందజేశారు.

కార్పొరేషన్ ప్రకటనపై హర్షం


సూపర్‌బజార్(కొత్తగూడెం): శేషగిరి భవన్‌లో సీపీఐ శ్రేణుల సంబురాలు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మున్సిపాలిటీకి కార్పొరేషన్ హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ నిర్ణయించడం పట్ల కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్, సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాస్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కొత్తగూడెం ప్రాంతం హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్‌తో అన్నిరంగాలలో పోటీపడి అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.

సూపర్‌బజార్(కొత్తగూడెం): కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటనపై ఆదివారం సీపీఐ శ్రేణులు స్థానిక శేషగిరిభవన్‌లో బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఏర్పాటు ఎమ్మెల్యే కూనంనేని కల అన్నారు. కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, ఎస్కె ఫహీం, మాచర్ల శ్రీనివాస్, పాలమూరి శ్రీను, దుర్గ, ధర్మరాజు, సత్యారాయణచారి, రామ్మూర్తి, యాకూబ్, బండి రమేష్, ఖయ్యూం, లక్ష్మి, అజయ్, యాంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ: కార్పొరేషన్‌తో కొత్తగూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని, ఎమ్మెల్యే కూనంనేని కృషిని అందరూ అభినందించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. ప్రభుత్వం కార్పొరేషన్ ప్రకటన పట్ల సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, రాహుల్, నాగరాజు, పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, వెంకట్రామ్, వెంకన్న, రెహమాన్, చెన్నయ్య, జకరయ్య, నాగేశ్వరరావు, సత్యనారాయణ, కరీం, ఆదినారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.